క్లుప్తంగా

నేడు మునుగోడులో బీఆర్‌ఎస్ ప్లీనరీ

మర్రిగూడ : బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని మునుగోడులో ప్లీనరీ నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుతు తోటకూరి శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లీనరీకి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పేర్కొన్నారు. గ్రామగ్రామాన బీఆర్‌ఎస్ జెండాలను ఎగురవేయాలని కోరారు. మునుగోడులో ప్లీనరీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరవుతున్నట్లు, అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

27న నకిరేకల్‌లో జాబ్ మేళా

నకిరేకల్ : నకిరేకల్‌లోని ఏవీఎం డిగ్రీ కళాశాల, అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉదయం 10 గంటలకు స్థానిక ఏవీఎం విద్యా సంస్థల ఆవరణలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి సోమవారం తెలిపారు. ఈజాబ్ మేళాలో డీ, బీ, ఎం ఫార్మసీలు పూర్తి చేసిన వారు, డిగ్రీ, ఇంటర్, ఎస్‌ఎస్‌సీ చదివిన అభ్యర్థులు అర్హులని వారి తెలిపారు. ఈ జాబ్ మేళాలు సెలక్షన్ అయిన వారు హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ సంస్థలో నెల వారి వేతనం రూ.10,600 నుంచి 18,000 వరకు ఉంటుందని వివరించారు. 27న ఏవీఎం విద్యాసంస్థల ఆవరణకు చేరుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నంబర్ 8247656356, 9010233423 లను సంప్రందించాలని కోరారు.

మునుగోడు ఎంపీడీఓగా విజయ్ భాస్కర్

మునుగోడు : మునుగోడు ఎంపీడీఓగా ఎం. విజయ్ భాస్కర్‌ను నియమిస్తూ జెడ్పీటీసీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మునుగోడు ఎంపీడీఓగా పని చేస్తున్న జానయ్యను దామరచర్ల మండలానికి బదిలీ చేశారు. భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న విజయ్ భాస్కర్ పదోన్నతిపై నల్లగొండకు రాగ ఆయనకు మునుగోడు మండలానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

మర్రిగూడ : చండూరు మండల కేంద్రానికి చెందిన పెరికె కుమార్ (34) మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. కుమార్ రెండేళ్ల నుంచి పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. గత నెలలో పచ్చ కామెర్లతో బాధపడుతూ అనారోగ్యానికి గురయ్యాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. కుమార్ మృతిపై పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూప రాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.


తాళం వేసిన ఇళ్లలో చోరీకి యత్నం

నల్లగొండ క్రైం : గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన రెండు ఇళ్లలో చోరీకి యత్నించారు. ఈ ఘటన జిల్లా కేంద్రంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. బస్టాండ్ వెనక ఉంటున్న మల్లు నాగార్జునరెడ్డి నివాసంలో, దాని ఎదురుగా ఉన్న మెడికల్ షాపులోకి దుండగులు చొరబడి చోరీకి యత్నించారు. వీరి కదలికలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. వేలి ముద్రలు పడకుండా దొంగలు ముందు జాగ్రత్త పడ్డారు. టూటౌన్ పోలీసులు నివాసాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

చిట్యాల : రాష్ట్ర మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మండలంలోని పెద్దకాపర్తిలో పెద్దమ్మతల్లి యువజన సంఘం, ముదిరాజ్ యువజన ఆధ్వర్యంలో సోమవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కోశాధికారి గుండెబోయిన నర్సింహ, యువజన సంఘం నాయకులు మోర సురేష్, మోర నరేష్, మోర రాములు, గుండెబోయిన పెద్ద నర్సింహ, బీజేపీ నాయకులు తెలుసూరీ నర్సింహ, మోర ధనుంజయ, మర్రి హరీశ్‌రెడ్డి, కాటం సందీప్, పున్న విష్ణు, మర్రి శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్లు కొర్రీలు పెట్టొద్దు



మిల్లులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ

నకిరేకల్ : కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) ఆదేశించారు. సోమవారం ఆయన నకిరేకల్ ప్రాంతంలో ఉన్న రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అనంతరం మిల్లర్లతో సమావేశమయ్యారు. ఐకేపీ కేంద్రాల్లో తేమ శాతం చూసి కొనుగోలు జరిగాక లారీల్లో ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట నకిరేకల్ డీటీఎస్ జావిద్ ఉన్నారు.

విద్యాభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చేందుకుగాను 'మన ఊరు–మన బడి' కార్యక్రమాన్ని ప్రారంభించిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా 26లక్షల 50వేల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన సోమవారం పారంభించి మాట్లాడారు. ఈ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారవుతున్నయన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీ.లాజర్, ఎంపీఓ పద్మ, ఎంఈఓ నర్సింహ్మా, ఎంపీపీ కొలను సునీత, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, గ్రామ సర్పంచ్ అర్రూరీ లాలమ్మ, ఎంపీటీసీ ముద్దసాని నీతా, ఉపసర్పంచ్ సప్పిడి విజయలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ మోకిడి రవీందర్, పాఠశాల హెచ్ఎం కె.ఉదయ పాల్గొన్నారు.



చిట్యాల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ : నోములలో పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ప్రవేటుకు దీటుగా నాణ్యమైన విద్య

నకిరేకల్ : ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ను ప్రభుత్వం అందిస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలంలో నోముల, నకిరేకల్ బాలికల ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో రూ.50 లక్షలతో అభివృద్ధి చేసిన కార్యక్రమాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'మన ఊరు–మన బడి' తో పాఠశాలల రూపరేఖలే మారిపోయాయని తెలిపారు. ఈ ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ చైర్మన్ రాచకోండ శ్రీనివాస్‌గౌడ్, ఎంఈఓ నాగయ్య, నోముల పాఠశాలల హెచ్ఎంలు అరుణ రాణి, వీరయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు వీర్లపాటి రమేష్, యల్మకంటి జానయ్య, జంగయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నోముల గ్రామంలో నాలుగు రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రావడం లేదని గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే లింగయ్య దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సంబంధిత ఎమ్మెల్యే సంబంధిత ఏఈ మాధవితో ఫోన్ చేసి మాట్లాడారు. నీరు అందిస్తామని తెలిపారు.

తెలంగాణ ప్రాజెక్టులపై కక్షకట్టిన కేంద్రం

మర్రిగూడ : తెలంగాణ ప్రభుత్వం కృష్ణానదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుమతులు లేవన్న సాకుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా అడ్డుకుంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. సోమవారం మండలంలోని వెంకేపల్లి, అజ్జిలాపురం, తమ్మడపల్లి గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణాకు ఇచ్చిన హామీలను అమలుపరచని బీజేపీ పార్టీని సాగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, స్థలం లేని వారికి స్థలం ఇచ్చి రూ.5లక్షలు ఇవ్వాలని అన్నారు. అర్హులైన ప్రతి దళితులకు దళితబంధు అందించాలన్నారు. శివన్నగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించి పనులను సకాలంలో పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.అంజయ్యచారి, అబ్బనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, బూడిద సురేష్, కొండ్రెడ్డి గిరి, ఎరుకల నిరంజన్‌గౌడ్, ఆకుల రఘుమయ్య, ఇస్కిల్ల మహేందర్, వెంకటయ్య, కొమురయ్య, అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

శాలిగౌరారంలో 300ఎకరాల్లో పంట నష్టం



వంగమర్తి శివారులో వడగండ్లకు దెబ్బతిన్న వరిచేనును పరిశీలిస్తున్న అధికారులు

శాలిగౌరారం : మండలంలోని వంగమర్తి, చిత్తలూరు, తుడిమిడి గ్రామాల్లో ఆదివారం రాత్రి ఈదురుగాలులతోకూడిన అకాల వడగండ్ల వర్షం కురిసింది. ఈ వర్షానికి వరిపంటలతో పాటే మామిడిపంటలకు తీవ్ర నష్టం జరిగింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. వడగండ్ల వర్షంతో పంటలు దెబ్బతిన్న ఆయా గ్రామాల్లో సోమవారం తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతిలు సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగమర్తి, చిత్తలూరు గ్రామాల్లో వడగండ్ల వర్షానికి 300 ఎకరాలలో వరిపంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నట్లు వివరించారు. పంటలకు జరిగిన నష్టం తదితర అంశాలతో కలెక్టర్‌కు నివేదికలు సమర్పించనున్నట్లు వారు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నార్కట్‌పల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారయణ తెలిపారు. దరిత్రి దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చౌడంపల్లిలో ×ఉపాధి హామీ కూలీలను గౌరవిద్దాం× కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఉదయ్‌కుమార్, ఎంజీఎం ప్రొఫెసర్ నవీన్‌రావు, వార్డు సభ్యులు అశ్విని, పార్వతమ్మ, ఎల్లమ్మ, సుజాత ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామంలో కంటి వెలుగు వైద్య పరీక్షల కేంద్రాన్ని సోమవారం చిట్యాల ఎంపీపీ కొలను సునీత ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోనిఉచితంగా కంటి అద్దాలను పొందాలన్నారు.

మోకాళ్లపై నిలబడి వీఓఏల నిరసన



చిట్యాలలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న వీఓఏలు

చిట్యాల : వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో వీఓఏలు చేపట్టిన నిరవదిక సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళవారం వీఓఏలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షురాలు ఎదుళ్ల లక్ష్మి, కార్యదర్శి గుడిసె సువర్ణ, వనజకుమారి, పాకాల సత్యనారాయణ, గుడిసె పద్మ, దేశపాక సత్తమ్మ, విజయ, పాల్గొన్నారు.

చండూరు : మండలంలో ఐకేపీ వీఓఏల నిరవదిక సమ్మె కొనసాగుతుంది. సోమవారం 8వ రోజు వీఓఏలు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్టు శివకుమార్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, పూలే అంబేడ్కర్ జయంతి నియోజకవర్గ చైర్మన్ యాదయ్య, ఆ సంఘం అధ్యక్షులు పి. యాదగిరి, అహల్య, లలిత, అరుణ, రాణి, బోయపల్లి అమృత తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వీఓఏలు నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఒంటి కాలుపై నిల్చోని వీఓఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదయ్య, వీఓఏల మండల అధ్యక్షురాలు చంద్రకళ, కార్యదర్శి కవిత, భీమ్‌జీ, పాపాచారి, పురుషోత్తం, సిరియాల పాల్గొన్నారు.

శాలిగౌరారం : దీర్ఘకాలికంగా అమలుకు నోచుకోని ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ మండలంలోని ఐకేపీ వీఓఏలు మండలకేంద్రంలో చేపట్టిన నిరవదిక సమ్మె సోమవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏల సమ్మెలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య పాల్గొని వీఓఏలకు మద్దతు ప్రకటించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సమ్మెలో మండలంలోని వీఓఏలకు భోజన ఏర్పాట్లను చేశారు.

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేతేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవదిక సమ్మె ఎనిమిదో రోజు సోమవారం వీఓఏలు ప్లకార్డులు చేతపట్టుకుని ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తండు సుమీల, ఏడాకుల సంధ్య, ప్రధాన కార్యదర్శి కాడంగి వీరభద్రయ్య, బి.సత్యనారాయణ, పద్మ, సరిత, వరలక్ష్మి, బయ్య రాణి, వాణి, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

27న ఎన్జీ కళాశాలలో వెబినార్



వెబినార్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఘనశ్యామ్, అధ్యాపకు

రామగిరి(నల్లగొండ) : ఎలక్ట్రానిక్ ఇన్ఫరేషన్ రిసోర్సెస్, పరిశోధన నైపుణ్యాలపై వెబినార్‌ను స్థానిక ఎన్జీ కళాశాలలో ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ తెలిపారు. సోమవారం వెబినార్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర విభాగం, బలానీ ఇన్ఫోటెక్ సంయుక్తంగా గూగుల్ మీట్ వర్చువల్ ద్వారా వెబినార్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్, అకాడమిక్ రైటింగ్, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020, ఉన్నత విద్యలో పరిశోధన వ్యాసాలు రాయడం వంటి అంశాలను ఈ వెబినార్‌లో చర్చించనున్నట్లు చెప్పారు. వెబినార్‌లో పాల్గొన్న వారికి ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెబినార్ కన్వీనర్ డాక్టర్ దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మునీర అంతటి శ్రీనివాసులు, అధ్యాపకులు దీపిక, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారావు, శ్రీనివాస్, చంద్రశేఖర్, మల్లేష్, శివరాణి, స్రవంతి, సరిత, మహేశ్వరి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకంచిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీ

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని స్వర్ణ కంచి షోరూంలో చేనేత, జౌళిశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరలకు సంబంధించి చేనేత మార్క్ లేకుండా విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో స్వర్ణకంచి షోరూంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. షోరూంలో సంబంధిత చీరలపై ఎలాంటి చేనేత బ్రాండ్ మార్క్ లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. షోరూం నుంచి రెండు చీరలను శాంపిల్స్ కింద సేకరించారు. పోచంపల్లి, గద్వాల చీరలు విక్రయించాలంటే చేనేత బ్రాండ్ మార్క్ తప్పని సరిగా ఉండాల్సిందే. కానీ వ్యాపారులు మిల్లుల్లో ప్రింట్ చేసి పోచంపల్లి, గద్వాల చీరలు విక్రయిస్తున్నట్లు అధికారుల పరిశీలనలో గుర్తించారు. అదే విధంగా పద్మనగర్‌లో దోతులను అంచు లేకుండా తయారు చేయాల్సి ఉండగా చాలా మంది అంచు ఉన్న దోతులను తయారు చేస్తున్నారు. ఇక్కడ పలువురు వ్యాపారుల నుంచి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా చేనేత, జౌళిశాఖ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్ మాట్లాడుతూ చేనేత బ్రాండ్ మార్క్ లేని చీరలను గుర్తించామని, శాంపిల్స్‌ను చెన్నై ల్యాబ్‌కు పంపుతామని తెలిపారు. రిపోర్ట్ వచ్చిన తరువాత తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట చేనేత, జౌళిశాఖ అభివృద్ధి అధికారి రంజిత్, ఏడీఓలు గోపాల్, గీతారాణి తదితరులు ఉన్నారు.



వస్త్రాలను పరిశీలిస్తున్న చేనేత జౌళిశాఖ అధికారులు

సొడమ్మ దేవతకు దిష్టిపూజ

కేతేపల్లి : మండలకేంద్రం కేతేపల్లిలో రెండేళ్ల కోమారు నిర్వహించే సొడమ్మ జాతరకు సోమవారం దిష్టిపూజ నిర్వహించారు. గ్రామ శివారులో సొడమ్మ దేవాలయంలో వచ్చే నెల 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు. జాతరకు 15 రోజుల ముందు దిష్టిపూజ నిర్వహించటం ఆనవాయితీ. దిష్టిపూజ నిర్వహణకుగాను ఉప్పలపహాడ్ నుంచి తీసుకొచ్చిన దేవరపెట్టెను సోమవారం తెల్లవారుజామున భేరీ చప్పుళ్లు, మువ్వల సవ్వలతో ఆలయం వద్దకు చేర్చారు. అనంతరం లింగమంతుల స్వామి, పోతరాజు, సొడమ్మ, ఎలమంచమ్మ ఆలయాలకు దిష్టి పూజలు చేశారు. అక్కడే వంట, వార్పు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సర్పంచి జటంగి ముత్తమ్మ, ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న, జెడ్పీటీసీ లక్ష్మమ్మ వెంకటనర్సయ్యయ యాదవ్, అబ్బయ్య, అంజయ్య. సైదులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

29న హైదరాబాద్‌లో హమాలీల ధర్నా

నల్లగొండ టౌన్ : హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాలో పెద్ద ఎత్తున హమాలీలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎస్‌ఎల్‌బీసీలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలను ధర్నాకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా, పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బుర్ర లింగస్వామి, కార్యదర్శి దొండా శ్రీశైలం, కొత్త మాధవ్, జానయ్య, లక్ష్మమ్మ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం గ్రామానికి చెందిన కడమంచి పకీరయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. కాగా ఆయన కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకుడు అల్లుబెల్లి నర్సింహారెడ్డి ద్వారా రూ.10,000 పంపించాడు. అదేవిధంగా బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు పకీరయ్య కుటుంబానికి రూ.10,000, అల్లుబెల్లి నర్సింహారెడ్డి రూ.5000నగదును అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. వారి వెంట ఎంపీటీసీ నకిరేకంటి శైలజసైదులు, బీఆర్‌ఎస్ నాయకులు జినుకుంట్ల అంజయ్య, అరెకంటి నర్సింహ్మా, రాములు, జయశంకర్, శ్రీనివాస్‌రెడ్డి, మారయ్య, మల్లయ్య, సత్యనారయణ, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నల్లగొండ రూరల్ : మండలంలోని చందనపల్లి గ్రామానికి చెందిన పాలడుగు ముత్తమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం ఆమె మృత దేహాన్ని బీఆర్‌ఎస్ నాయకులు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లిరామరాజు యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



విద్యార్థులకు ప్రగతి పత్రికలను అందజేస్తున్న డీఈఓ భిక్షపతి

నార్కట్‌పల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నందున వచ్చే ఏడాది విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (సత్రం బడి)లో మన ఊరు– మన బడి పనులను పరిశీలించి అనంతరం పాఠశాలలో నిర్వహించిన 2022–2023 విద్యా సంవత్సరంలో విద్యార్థు ప్రగతి పత్రికలను తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కుకుట్ల నర్సింహ, ఉపాధ్యాకులు వినత, శ్రీకరణ పాల్గొన్నారు.

హమాలీల సంఖ్య పెంచుకోవాలి

మునుగోడు : రైతులు తీసుకొచ్చిన ధాన్యం ఎప్పటికప్పుడు తూకం వేసేందుకు కొనుగోలు కేంద్రాల్లో హమాలీల సంఖ్యను పెంచాలని నల్లగొండ ఆర్‌డీఓ జయచంద్రారెడ్డి సూచించారు. సోమవారం ఆయన గూడపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షం కారణంగా రైతులు ఎలాంటి నష్టానికి గురికాకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కేంద్రాల నుంచి లారీల్లో మిల్లుల వద్దకు తీసుకొచ్చిన ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. అంతకు ముందు చీకటిమామిడి గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎం. క్రిష్ణారెడ్డి, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డీఓ జయచంద్రారెడ్డి

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

కనగల్ : మండల పరిధిలోని ఇరుగంటిపల్లి గ్రామానికి చెందిన మొగుదాల అంజయ్య పక్షవాతంతో బాధపడుతూ నల్లగొండ పట్టణంలోని ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అంజయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నాడు. తక్షణ ఖర్చుల కోసం రూ.10,000 అందజేశాడు. అంజయ్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరాడు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఇరుగంటి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మాదగోని అంజయ్యను సోమవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అంజయ్య చికిత్సకు రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సహదేవరెడ్డి, వెంకన్న, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

మునుగోడు : గతంలో మాదిరగా మునుగోడు నుంచి హైదరబాద్‌కు ఉదయం 5గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న సోమవారం నల్లగొండ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. నాలుగు, ఐదు రోజుల కిందట వరకు మునుగోడు నుంచి హైదరబాద్‌కు ఉదయం 4గంటల సమయంలో బస్ నడిపించినా దిల్‌సుఖ్‌నగర్ డిపో అధికారులు దానిని ఇటీవల రద్దు చేశారని, దీంతో ఆ సమయంలో చౌటుప్పల్, హైదరబాద్ వెళ్లే వ్యాపారులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే బస్సు సౌకర్యం కల్పించి ప్రజలు ఇబ్బందులను తొలగించాని కో రారు.

బస్‌పాస్‌లు సద్వినియోగం చేసుకోవాలి

ఆర్టీసీ అధికారులు వికలాంగులకు అందిస్తున్న రాయితీ బస్‌పాస్‌లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం సూచించారు. సోమవారం మండలంలోని రావిగూడెంలో ఆర్టీసీ అధికారులు రాయితీ బస్‌పాస్ మేళాను ఏర్పాటు చేసి పలువురికి సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిపో మేనేజర్ శౌరి, కాశయ్య గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ వెంకన్న

ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అదే గ్రామంలో మూడు రోజులుగా చేపడుతున్న రిలే దీక్షలో సోమవారం మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురిగి రేణుక, మునుకుంట్ల మహేశ్వరి, ప్రేమలత, వాణిశ్రీ, దుర్గమ్మ, లింగమ్మ, నాగమ్మ, పార్వతమ్మ, నర్సమ్మ, మల్లయ్య, యాదయ్య, లింగస్వామి, వేణు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న మహిళలు

సంక్షిప్త సమాచారం

వేతనాలు విడుదల చేయాలి

రామగిరి(నల్లగొండ) : పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిప్పర్తిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గ్రామ పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జానయ్య, చంద్రయ్య, నాగరాజు, వెంకన్న, పరమేష్, మరియమ్మ, శైలజ, చంద్రయ్య, ఖలీల్, ఇమామ్ పాల్గొన్నారు.

కట్టంగూర్ హైస్కూల్‌కు బీరువా అందజేత

కట్టంగూర్ : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సోమవారం లయన్స్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో రూ.11వేల విలువ చేసే ఐరన్ బీరువాను పాఠశాల హెచ్ఎం ఆర్ జ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణ, క్లబ్ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి విద్యాసాగర్, జోనల్ సెక్రటరీ అశోక్‌రెడ్డి, సభ్యులు పిచ్చయ్య, భాస్కర్ ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

నల్లగొండ రూరల్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణారావు ప్రాంభించారు. వేసవిలో చలి వేంద్రం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవి, అంజి రెడ్డి, మద్దిలేటి, అరుణ ప్రియ, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

శాలిగౌరారం : మండలంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిసిన ధాన్యం రాశులు, ధాన్యం బస్తాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకంవేసి నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలను ఆరబెట్టిన తర్వాతా ఎగుమతి చేయాలని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులు నష్టపోకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన సమయంలో ఆయన వెంట ఆర్ఐ నవీన్‌కుమార్ ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మామిడి తేజస్వీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ బట్ట హరిత, ఎంపీటీసీ సైదమ్మ, మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

వెంకటాచారి సేవలు మరువలేనివి

మర్రిగూడ : మండలంలోని తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు నారోజు వెంకటాచారి సేవలు మరువలేనివని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం వెంకటాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొట్టం యాదయ్య, చల్లం ముత్యాలు, మైలా సత్తయ్య, వెంకటాచారి ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగుల బైండోవర్

కనగల్ : తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యల సాధన కు నేటి నుంచి హైదరాబాద్‌లో నిర్వహించే సమ్మెకు విద్యుత్ ఉద్యోగులు వెళ్లకుండా సోమవారం పోలీసులు వారిని ముందస్తుగా స్టేషన్‌కు తీసుకువచ్చి తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఆర్ శంకర్, లింగయ్య, సైదులు, జానయ్య పాల్గొన్నారు.